


తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -132 మంగళవారం 5 ఆగస్టు 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం

అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన



**హైదరాబాదఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు– తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు– కమిషన్ సూచనలనుమిగతాది 2లో...



# మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరిక

వాషింగ్టన్,**ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):**మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఇటీవల భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధిస్తున్నట్లు– ప్రకటించిన ట్రంప్.. తాజాగా మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. ఇప్పటికే భారత్‌పై విధించిన 25 శాతం ప్రతీకార సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారత్ భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును మళ్లీ విక్రయిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో చమురు విక్రయించి భారత్ లాభం గడిస్తోందంటూ ఆక్షేపించారు. భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేయడం వల్ల రష్యాకు భారీగా ఆర్థిక వనరులు చేకూరుతున్నాయని, అందుకే ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపడం లేదని విమర్శించారు.ఈ మేరకు ఆయన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. 'రష్యాతో యుద్ధం వల్ల ఉక్రెయిన్‌లో ఎంత మంది ప్రాణాలు కోల్పోతున్నారో వాళ్లకు అవసరం లేదు. అందుకే భారత్‌పై సుంకాలను మరింత పెంచబోతున్నామని ట్రంప్ పేర్కొన్నారు.

## లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు
047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ
లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్




# కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి

కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు

కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

పార్టీ శ్రేణులకు కెసిఆర్ పిలుపు



గజ్వేల్**ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):**కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారుమిగతాది 2లో...

## ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు




# ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్



ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత: సీఎం చంద్రబాబు

రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష

2029 నాటికి తలసరి ఆదాయం రూ. 5.42 లక్షలకు పెంచాలని లక్ష్యం

ప్రతి ప్రభుత్వ శాఖకు పనితీరును కొలిచే ఇండికేటర్లు తప్పనిసరి

ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారానే జీఎస్డీపీ వృద్ధి సాధ్యం

**ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):**
పీపుల్ (ప్రజలు), విజన్ (దార్శనికత), నేచర్ (ప్రకృతి), టెక్నాలజీ (సాంకేతికత)... అనే నాలుగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తేనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు ఉండాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.మిగతాది 2లో...

## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్

అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక





# కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం

పంటలను నాశనం చేస్తున్న ఏనుగులను తరిమికొట్టిన కుంకీలు

సరిహద్దు రైతులకు ఇది పెద్ద భరోసా అన్న పవన్ కల్యాణ్

తదుపరి ఆపరేషన్ పుంగనూరులో చేపట్టేందుకు ఏర్పాట్లు




# జార్ఖండ్ మాజీ సిఎం శిబూ సోరెన్ కన్నుమూత

ఢిల్లీలోని గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస

దీర్ఘకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న సోరెన్

తండ్రి మరణాన్ని ధ్రువీకరించిన కుమారుడు, సీఎం హేమంత్ సోరెన్

జార్ఖండ్ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన గిరిజన నేత



జార్ఖండ్ రాజకీయాల్లో ఓ శకం ముగిసింది. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) వ్యవస్థాపకుడు శిబు సోరెన్ (81) సోమవారం ఉదయం కన్నుమూశారు. దీర్ఘకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన, ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మిగతాది 2లో...

# కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం: పవన్ కల్యాణ్

**అమరావతిఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్‌లో ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న ఏనుగుల సమస్యకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలో తొలిసారిగా చేపట్టిన 'ఆపరేషన్ కుంకీ' విజయవంతమైందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం మొగిలి ప్రాంతంలో పంటలను ధ్వంసం చేస్తున్న అడవి ఏనుగుల గుంపును.. శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు విజయవంతంగా అడవిలోకి తరిమికొట్టాయని వెల్లడించారు. ఈ ఆపరేషన్ సఫలం కావడంతో సరిహద్దు ప్రాంతాల రైతులకు భరోసా లభించినట్లయిందని పేర్కొన్నారు. "గత 15 రోజులుగా మొగిలి ప్రాంతంలోని మామిడి తోటలపై అడవి ఏనుగుల గుంపు దాడులు చేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తోంది. ఈ సమాచారంతో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు 'ఆపరేషన్ కుంకీ'కి శ్రీకారం చుట్టారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఈ ఆపరేషన్‌ను కొనసాగించారు. ఇందులో భాగంగా కర్ణాటక నుంచి ప్రత్యేకంగా తెప్పించిన కృష్ణ, జయంత్, వినాయక అనే మూడు కుంకీ ఏనుగులను రంగంలోకి దించారు. ఈ కుంకీలు అడవి ఏనుగుల గుంపును ధైర్యంగా ఎదుర్కొని, తిరిగి అటవీ ప్రాంతంలోకి వెళ్లేలా దారి మళ్లించాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా 'కృష్ణ' అనే కుంకీ చాలా చురుగ్గా వ్యవహరించి ఆపరేషన్ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు.మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చింది. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుంది అనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే అడిగిన వెంటనే కుంకీ ఏనుగులు రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గారికి, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే గారికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు" అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

హైదరాబాద్ **ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు.మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది.హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 -ప వర్షపాతం నమోదైనట్లు- వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 -ప వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీ-మీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 -ప వర్షం కురిసినట్లు- వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ- ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం అయ్యాయి. భారీ వరద కారణంగారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి.

# జార్ఖండ్ మాజీ సిఎం శిబూ సోరెన్ కన్నుమూత

**(మొదటి పేజి తరువాయి)**

నెల రోజుల క్రితం స్ట్రోక్‌కు గురైనప్పటి నుంచి ఆయన లైఫ్ సపోర్ట్‌పైనే ఉన్నారు. తన తండ్రి మరణవార్తను ఆయన కుమారుడు, ప్రస్తుత జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ సోషల్ మీడియా ద్వారా ధ్రువీకరించారు. "గౌరవనీయులైన దిశోమ్ గురు మనందరినీ విడిచి వెళ్లిపోయారు. ఈ రోజు నేను ఒంటరినైపోయాను…" అని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.ప్రజలు "గురూజీ" అని, "దిశోమ్ గురు" అని ప్రేమగా పిలుచుకునే శిబు సోరెన్, జార్ఖండ్ రాష్ట్ర రాజకీయాలపై చెరగని ముద్ర వేశారు. ఆయన మూడుసార్లు సీఎంగా, ఎనిమిదిసార్లు లోక్‌సభ సభ్యుడిగా, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగానూ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. గిరిజన హక్కుల కోసం, ఝూర?ండ్ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన సాగించిన పోరాటం చారిత్రాత్మకమైనది. ఈ కారణంగానే ఆయనను "ఆధునిక ఝూర?ండ్ పితామహుడు"గా గౌరవిస్తారు. 1944లో నేటి ఝూర?ండ్‌లోని నేమ్రా గ్రామంలో శిబు సోరెన్ జన్మించారు. ఆయన తండ్రి, ఓ పాఠశాల ఉపాధ్యాయుడు. వడ్డీ వ్యాపారుల చేతిలో హత్యకు గురయ్యారు. ఈ ఘటన ఆయన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల 10వ తరగతితోనే చదువు ఆపేసిన సోరెన్, 18 ఏళ్ల వయసులోనే గిరిజన యువతను సమీకరించేందుకు "సంథాల్ నవయువక్ సంఘ్"ను స్థాపించారు. ఇదే ఆ తర్వాత ఝూర?ండ్ ముక్తి మోర్చా ఆవిర్భావానికి పునాది వేసింది. ఆయన అంత్యక్రియలకు సంబంధించిన వివరాలను త్వరలో వెల్లడిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

# కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి

**(మొదటి పేజి తరువాయి)**

. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు- చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. ఈ కమిటీ- ఆదివారం సమావేశమై.. చర్చించింది. ఈ కమిటీ- అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ-లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

## లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

హైదరాబాద్ **ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ..2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిన్లు తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత




అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం… ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

**(మొదటి పేజి తరువాయి)**



అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ- సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ చైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు.

ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్

**(మొదటి పేజి తరువాయి)**

సోమవారం సచివాలయంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ), కీలక పనితీరు సూచికలపై (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ప్రణాళికా శాఖ సహా పలువురు ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రజలనే కేంద్రంగా చేసుకొని, భవిష్యత్ విజన్‌తో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. పర్యావరణానికి హాని కలగకుండా, టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పాలన సాగించాలి. ఈ నాలుగు సూత్రాలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి" అని పేర్కొన్నారు.

**ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్**

రానున్న ఆగస్టు 15వ తేదీ నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు టెక్నాలజీని గరిష్ఠంగా వాడుకోవాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ. 5.42 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇది రూ. 3,47,871గా ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రతి శాఖకు పనితీరు ఇండికేటర్లు**

ప్రతి ప్రభుత్వ విభాగం తమ పనితీరును కొలిచేందుకు నిర్దిష్ట ఇండికేటర్లను ఏర్పాటు చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నీతి ఆయోగ్ తరహాలో రాష్ట్ర ప్రణాళికా విభాగం అన్ని శాఖలను ముందుకు నడిపించాలన్నారు. "రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించగలం. వ్యవసాయం, మైనింగ్ వంటి రంగాల్లో ఉత్పత్తులకు విలువ జోడింపుపై (వాల్యూ ఎడిషన్) దృష్టి సారించాలి" అని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉద్యానవన పంటల ద్వారా రూ. 1,26,098 కోట్లు, ఆక్వా ద్వారా రూ. 1.12 లక్షల కోట్ల జీవీఏ వస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

**మనకు మనమే తెలివైన వాళ్లమని అనుకుంటే ఎలా?**

"కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.

కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని వారి ఆర్థిక, ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని, ప్రభుత్వ పథకాలతో పాటు వారి ఆదాయం పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

## కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

**తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు**


హైదరాబాద్,**ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** కవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

## పోలీసులకు ఘనంగా సన్మాన వీడ్కోలు



**నర్సంపేట/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మంద. బాబు ఏ ఎస్ఐ గా పదోన్నతి పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి బదిలీ కావడం జరిగిందీ. అదే విధంగా ఇటీవల జరిగిన కానిస్టేబుళ్ల బదిలీల్లో భాగంగా నర్సంపేట పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న 5 గురు కానిస్టేబుళ్ళు ఆరే. కృష్ణ, గంగుల. శ్రీనివాస్, బొక్కల. శ్రీనివాస్, భూసని. స్వామి, కోట. రాజు వరంగల్ కమిషనరేట్ లోని వివిధ పోలీసు స్టేషన్ లకి బదిలీ కావడం తో. వీరందరినీ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి , ఎస్ఐ లు, తోటి సిబ్బంది సన్మానించి వీడ్కోలు సమావేశం ఘనంగా సన్మానిచ్చారు.

## చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం





**తల్లాడ/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ఉన్నత పాఠశాలలో1991బి1992 10 వ తరగతి పూర్వ విద్యార్థులు సహాయ నిధి నుంచి వాళ్ల చిన్ననాటి స్నేహితుడు గుమ్మా కేశవరావు ఇటీవల అనారోగ్యం తో మరణించారు విషయం తెలుసుకున్న స్నేహితులు, పదవ తరగతి పూర్వ విద్యార్థులు గుమ్మా కేశవరావు కుటుంబానికి సోమవారం నివాళులు అర్పించి 51500 ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమం లో ఉల్లి ప్రభాకర్ రావు, మంచి కంటి శ్రీనివాసరావు ,దురిశాల బాబురావు ,చిట్టెం నరసింహారావు, కంబాల హనుమంతరావు, దివ్యల శీను వై ప్రసాదు, కొత్తపల్లి దానయ్య, రెంటపల్లి, మరియన్న ,ఇంజం నాగమణి, ఏన్కూర్ యలగందుల సురేష్, తూము వీరయ్య , చిన్ననాటి స్నేహితులు కలిసి గుమ్మా కేశవరావు కి నివాళులు అర్పించారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా



**రాయపర్తి/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కోలనుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాజుల విజయ,బురహన్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండ ఎల్లయ్య లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం బాధిత కుటుంబాలను మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి,గారే నర్సయ్య,ఐత రాంచందర్, గజవెల్లి ప్రసాద్,పోగులకొండ వేణు,వంగాల నర్సయ్య,చిలువేరు సాయి,తల్లపల్లి కుమార్,గొల్లపల్లి రమేష్,గుంటిపల్లి కిషన్,బాబు రెడ్డి,శ్రీను,రాజు,చందు రాము,ఉబ్బనీ సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం



**రాయపర్తి/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం అని అంగన్వాడి టీచర్ ఎండీ జహీదా బేగం ,చిన్నపాక మంజుల అన్నారు.సోమవారం మండలంలోని సన్నూరు గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు 6 నెలల పాటు తల్లి పాలు ఇవ్వాలని,తల్లి పాలు పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తాయని అన్నారు.తల్లి పాలతో పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి హెల్పర్ నిర్మల,తల్లులు మమత,ప్రవలిక,మంజుల,రజిత,శ్రీలత,హేమలత,కవిత, కావ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారి




**హుజురాబాద్/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** హుజురాబాద్ మండలంలోని కొత్తపల్లి గ్రామం ఇందిరానగర్ కాలనీలో గల ప్రాథమికోన్నత పాఠశాలని మండల విద్యాశాఖ అధికారి భూపతి శ్రీనివాస్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను పరిశీలించడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు కాగా ఈ స్పోర్ట్స్ యూనిఫార్మ్స్ పాఠశాల గణిత ఉపాధ్యాయులైన జొన్నల విక్రమ్ చౌరవ మేరకు శ్రీకర ఫౌండేషన్( హైదరాబాద్) వినూష అందించారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు





**నర్సంపేట/ఆగస్టు4( జర్నలిస్ట్ వార్త):** అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సోమవారం ఐసిడిఎస్ నర్సంపేట ప్రాజెక్టు సీడీపీఓ మధురిమ, లోకల్ సూపర్వైజర్ రమ ఆధ్వర్యంలో స్థానిక సివిల్ హాస్పిటల్ ను సందర్శించి తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాస్పిటల్స్ సూపరిండెంట్. డాక్టర్. కిషన్ , గైనకాలజిస్ట్ డాక్టర్. నిర్మల , ఐఎంఏ మహిళా ఉపాధ్యక్షురాలు, గైనకాలజిస్ట్ మోతె నవత ,మధురిమ హాజరై మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు వచ్చే పాలను ముర్రుపాలు అంటారని, ఈ పాలు దివ్య ఔషధంగా పనిచేస్తాయని, ఈ పాలు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తిని పిల్లలకు పుట్టుకతోనే అందించిన వారమవుతామని తెలిపారు. పుట్టిన గంటలోపు పాలు ఇవ్వడానికి గర్భిణీతో ఉండేవారు ప్రోత్సహించాలని తెలిపారు. బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల లోపు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కూడా ఇవ్వాలని తెలిపారు. ఎలాంటి ద్రవాలు పిల్లలకు అందజేయవద్దని సూచించారు. ఇలా ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందని, తల్లి బిడ్డల అనుబంధం మరింత పెరుగుతుందని, డెలివరీ అయి హాస్పిటల్లో అడ్మిట్ అయి ఉన్న 25 మంది తల్లులకు, డెలివరీ కి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించిన అనంతరం బ్రెడ్,పండ్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపర్డెంట్ కిషన్ , సీడీపీఓ మధురిమ ,గైనకాలజిస్ట్ లు డాక్టర్ నిర్మల , డాక్టర్. నవత , డాక్టర్. ప్రతాప్ , సుభాన్ , వసంత , ఏఎన్ఎం కవిత , ప్రాజెక్టు సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంతో కిచిడి ఫుడ్ పాయిజన్

### - విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి.

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్.





**కల్లూరు/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కల్లూరు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ కు ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంతో కిచిడి ఫుట్ పాయిజన్ అయ్యిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కల్లూరు ఎస్టీ గిరిజన హాస్టల్ విద్యార్థులకు ఉదయం అల్పాహారం కిచిడి తిన్న తర్వాత పదుల సంఖ్యలో విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ ఆయాసం తీవ్ర అస్తవ్యస్తతతో ప్రాణాపాయ స్థితిలో 8 సంవత్సరాల నుంచి దాదాపుగా 16 సంవత్సరాల విద్యార్థినిలు అల్లడి తలడయ్యారు విద్యార్థుల ఫుడ్ పాయిజన్ పై చరవాణి లో ఆరా తీసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కల్లూరు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ కు ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర చికిత్స జరుగుతున్నందున స్థానిక ఎమ్మార్వో పులి సాంబశివుడు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థునీలా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించారు.

# కరాటే లో రాణిస్తున్న అన్నదమ్ములు



**సత్తుపల్లి/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** స్థానిక సత్తుపల్లి మండలం యతాలకుంట గ్రామానికి చెందిన చెందిన జర్నలిస్టు వార్త రిపోర్టర్ చీకటి వసంతరావు, రజనీ దంపతుల కుమారులు చీకటి పూర్ణ ప్రజ్వాల్ 6తరగతి,చీకటి. షణ్ముఖ శౌర్య శ్రీకర్ 4తరగతి చదువుతూ కరాటే లో కట్టాస్ విభాగంలో విశేషం గా రాణిస్తూ పలువురు ప్రశంసలు,అభినందనలు అందుకుంటున్నారు. యాతలకుంట గ్రమం నుంచి పిల్లల చదువుల కోసం సత్తుపల్లి లో నివాసం ఉంటూ ఇద్దరి కుమారులను స్థానిక సత్తుపల్లి లో ఉంటున్న కరాటే మాస్టర్ పిచ్చయ్య వద్ద శిక్షణ ఇప్పిస్తున్నారు.కరాటే మొదటి నుండి చురుకుగా ఉంటున్న వీరిని పిచ్చయ్య మాస్టర్ గమనించి ప్రత్యేక శిక్షణ ఇస్తూ పలు టోర్నమెంట్ లకు తీసుకెళ్లడం వాటిలో వీరు ఆయా విభాగాల్లో రాణించడం విశేషం. ఆదివారం ఖమ్మం లో జరిగిన సౌత్ ఇండియా %ఔఖీఛాఖూ% కరాటే చాంపియన్ షిప్ 2025 లో బ్రౌన్ ఫోర్త్ కట్టా లో ప్రజ్వల్ బ్రౌన్ పతకం, శ్రీకర్ కు అదే విభాగంలో సిల్వర్ మెడల్ మరియు సర్టిఫికెట్స్ సాధించడం జరిగింది. అదేవిధంగా ఈ సంవత్సరం ఫిబ్రవరి ఖమ్మం లో నిర్వహించిన నేషనల్ లెవెల్ షోటోకన్ కరాటే చాంపియన్ షిప్ లో షణ్ముఖ శౌర్య శ్రీకర్ కు సిల్వర్, పూర్ణ ప్రజ్వల్ గోల్డ్ మెడల్ సాధించగా, అదే ఫిబ్రవరిలో వరంగల్ జిల్లా నర్సంపేట లో జరిగిన నేషనల్ ఇన్విటేషన్ కరాటే చాంపియన్ షిప్ 2025 లో ప్రజ్వల్ కు సిల్వర్ రాగ, శ్రీకర్ గోల్డ్ మెడల్ సాధించటం జరిగింది. మరల మార్చ్9,2025 లో హైద్రాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 10వ తెలంగాణ రాష్ట్ర కరాటే చాంపియన్ షిప్ 2025 జరిగిన టోర్నమెంట్ లో అన్నదమ్ములు ఇద్దరు కట్టస్ విభాగంలో బ్రౌన్ మోడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించడం జరిగింది. ఆర్థికంగా అంతంత మాత్రమే అయిన పిల్లలు ఇద్దరు కరాటే లో రాణిస్తుడం తో పిచ్చయ్య మాస్టర్ సహకారం తో భారం అయిన భరిస్తూ ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు ను పలువురు అభినందనలు తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రుల కలలు ను నెరవేరుస్తూ కరాటే లో రాణిస్తున్న అన్నదమ్ములు ఇద్దరు ని పలువురు నేతలు, అధికారులు ప్రశంసలు అందిస్తూ అభినందనలు తెలియజేశారు.

# ఏఐఎస్ఎఫ్ కేజీబీవీ హాస్టల్ నూతన కమిటీ ఎన్నిక




**హనుమకొండ బ్యూరో/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కేజీబీవీ హాస్టల్ నూతన కమిటీ ఎన్నిక సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులు కుక్కల కుమార్ అధ్యక్షతన హసన్పర్తి మండల కేంద్రంలోని కేజీబీవీ హాస్టల్ లో ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ అజయ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థినిలు ఆత్మస్థైర్యంతో చదవాలని సమాజంలో ఒకప్పుడు ఇంటికి, వంటగదికే పరిమితమైన మహిళలు ప్రస్తుతం అన్ని రంగాలలో ముందున్నారని ఆటోరిక్ష నుంచి అంతరిక్షం వరకు దేశంలో ప్రపంచవ్యాప్తంగా మహిళలు ముందున్నారంటే కేవలం అది క్రమశిక్షణతో కూడిన చదువుతోటే సాధ్యం అవుతుందని అట్లాంటివి చదువును పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కలలను సహకారం చేసి భవిష్యత్ భావి భారత నిర్మాణానికి అగ్రగామిగా నిలబడాలని చదువుతోపాటు విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు ఉద్యమించాలని వారికి పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జు జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కావద్దని ధైర్య సాహసాలను పెంపొందించుకోవాలని చదువుతోపాటు సమాజంలో ప్రతి విషయంపై అవగాహనతో ఉండాలని పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను అవరోధించాలని జ్యోతి పిలుపునిచ్చారు.
విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.
నూతన కమిటీ. హాస్టల్ అధ్యక్షురాలిగా నికిత
కార్యదర్శిగా . రాణి ఉపాధ్యక్షులుగా బి కల్పన, అలేఖ్య, పి కల్పన సహాయ కార్యదర్శులుగా
ఎం ఆరాధ్య, బి. సావిత్రి, డి. సిరి చందన. కే. ప్రకృతి
కార్యవర్గ సభ్యులుగా ఎల్ అలేఖ్య, భార్గవి, హన్సిక, విష్ణు ప్రియ, నిస్సి ఆరాధ్య , వర్షిత, కె రమ, ఏ అన్వేషణ లు ఎన్నికయ్యారు కౌన్సిల్ సభ్యులుగా యం ప్రకృతి, బి హర్షిత, ఎల్ నిషిక, పి మౌనిక, ఎల్ ప్రవళిక, ఎస్.కె అమ్రిన్, వి కావ్య, పి లలిత, బి నందిని, ఎం ప్రియాంక, ఎన్,దీప్తి. వి పల్లవి, టి జ్యోతి, లతోపాటు తదితరులు ఎన్నికయ్యారు.

# ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తు అధికారులు వెంటనే పరిష్కారించాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తు అధికారులు వెంటనే పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని సబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 90 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులు నిశితంగా పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలు నిమిత్తం ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్ అశోక్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

## తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి





**గణపురం/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమనితెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. సోమవారంగణపురం మండల కేంద్రంలో మహా సంపర్క అభియాన్ లో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు నవీన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి పాల్గొని కోటగుళ్లు లోని భవాని సహిత గణపేశ్వరాలయం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమం ప్రారంభించారు.ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి డోర్ స్టిక్కర్ వేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూఇంటింటికీ బీజేపీ ప్రతి ఇంటికీ పోలింగ్ బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమం గ్రామ స్థాయిలో బీజేపీ బలాన్ని పెంపొందించేందుకు తీసుకున్న ఒక కార్యాచరణ. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలసమస్యలుతెలుసుకోవడం,బీజేపీ పాలన విశేషాలను తెలియజేయడం ద్వారా ప్రజల్లో పార్టీపై నమ్మకం పెరుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది.మోడీ గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఎన్నో ప్రజానుకూల పథకాలను ప్రవేశపెట్టారు.ఉజ్వలా యోజన గ్యాస్ కనెక్షన్ల ద్వారా లక్షలాది మహిళలు వంటగదిలో పొగలు లేకుండాజీవించగలుగుతున్నారని,ఆయుష్మాన్ భారత్ రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే జాతీయ ఆరోగ్య పథకం ద్వారా పేదలకు భారీ ప్రయోజనం



కలుగుతుందని.స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించి స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇచ్చారని,హర ఘర్ నలే జల్ ప్రతి ఇంటికి శుద్ధ నీటి కనెక్షన్ కల్పించే ఉద్దేశంతో తీసుకొచ్చిన పథకం. సబ్కా సాథ్, సబ్కా వికాస్ ,సబ్కా విశ్వాస్ అనే సూత్రంతో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలో భాగస్వాములుగా చేస్తున్నారని, పిఎం కిసాన్ రైతులకు ప్రతి ఏడాది రూ.6,000 నేరుగా ఖాతాల్లోజమచేయబడుతుందని, ఇంటర్నెట్ కనెక్షన్,రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కూడా వేగంగా కొనసాగుతోంది. ఇవన్నీ కాంగ్రెస్ పాలనలో అనివార్యంగా ఎదురైన సమస్యలను పరిష్కరించేందుకు బీజేపీ తీసుకున్నసమర్థవంతమైన నిర్ణయాలు. కాంగ్రెస్ గారంటీల పేరుతో ప్రజలను మోసంచేస్తే,మోదీగ్యారంటీతోమేలుచేశారు.కాంగ్రెస్ పాలనలో జరిగిన అవినీతి, అభివృద్ధి లోపం, హామీల విఫలం వల్ల రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోయారు.గ్రామాల్లో అమలు చేయని హామీలు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి, రైతు రుణ మాఫీ వంటివి ఇవన్నీ తుపాకి లాంటి వాగ్దానాలు అయ్యాయి.కాంగ్రెస్ ప్రభుత్వం కుల, వర్గ రాజకీయాలు ప్రోత్సహించి, సామరస్యాన్ని దెబ్బతీశారు.కుటుంబ పాలనపై ఆధారపడి యువత, సామాన్య కార్యకర్తలకు అవకాశాలు ఇవ్వలేదు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి బూత్ స్థాయిలో బీజేపీ శక్తిని పెంచాల్సిన అవసరం ఉంది. ప్రతి ఇంటికి వెళ్లి నిజాలు చెప్పాలి, కాంగ్రెస్ మోసాలను బహిరంగపర్చాలి, బీజేపీ అభివృద్ధినిచూపించాలి. ఇంటింటికీ బీజేపీ అనేది కేవలం నినాదం కాదు ప్రజల నమ్మకానికి ప్రతీక. మోడీ పాలనను గుర్తించి, ప్రజల ఆశయాలను నెరవేర్చే పార్టీగా బీజేపీని నిలబెట్టే బాధ్యత ప్రతి కార్యకర్తదే అని అన్నారు. అదేవిధంగా పి ఎం శ్రీ మోడల్ పాఠశాలలో పి ఎం శ్రీ కింద విడుదలైన నిధులను గురించి వివరిస్తూ పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షల సమయంలో వారికి అందించే పౌష్టికాహారం గురించి కేంద్రం ఆలోచించి నిధులను కేటాయించారని భారతీయ జనతా పార్టీ తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. అనంతరం మొక్కలను నాటి మొక్కలకు అటల్ బిహారీ వాజ్ పాయ్ పేరును నామకరణం చేసి మరొక మొక్కకు భారతీయ జనతా పార్టీ మొదటి పార్లమెంట్ సభ్యులు చందుపట్ల జగ్గారెడ్డి పేరును నామకరణం చేయడం జరిగింది. పి ఎం శ్రీ మోడల్ పాఠశాల నుండి సైకిలింగ్ లో రాష్ట్రస్థాయిలో పాల్గొన్న విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, బీజేవైఎం రాష్ట్ర కళాశాల విభాగం కన్వీనర్ మంద మహేష్, మండల సీనియర్ నాయకులు సోమ దామోదర్, పున్నమి చందర్,మల్లన్న,రాణి మేకల సమ్మయ్య,గుండా సంపత్, మండల ఉపాధ్యక్షులుమాదాసు మొగిలి, కుక్కముడి రమేష్ బూత్, అధ్యక్షులు, పెండ్యాల శ్రీకాంత్,భూక్య హరిలాల్, సైండ్ల తిరుపతి, దూడపాక సతీష్, రేపాక సంతోష్ ,దేవనూరు,భార్గవ్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరుపాటి ఆర్థిక సహాయం





**రాయపర్తి/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని ఏకే తండా, సూర్య తండా గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మునావత్ లత, మునావత్ సక్రీ, మునావత్ దేవి, రామావత్ శాంతమ్మ, హలవత్ సూర్య నాయక్,కుటుంబాలను సోమవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్,ఛైర్మెన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లిజినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్,ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల మధుకర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఐరెడ్డి వెంకట్ రెడ్డి,గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, లేతాకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్,చిన్నాల రాజబాబు, కుందూరు యాదగిరి రెడ్డి, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, ఐత కుమార్, ఐత రవి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఐత జంపి, పిరని వెంకన్న, పిరని రాజు, గారే నరేష్, గుండె రాకేష్, పిల్లి రమాకాంత్,మునావత్ వెంకన్న,నారాయణ, హలవత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**రాయపర్తి/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో సోమవారం మాజి టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆకుల సురేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మచ్చ నీలయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బచ్చలి రాజు,గౌరీ ఉప్పలయ్య, గౌరీ ఎల్లయ్య, ఎర్ర ఐలయ్య, దాసుబాబు, సోమయ్య జంపయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల విశ్వాసం పొందే విధంగా పనిచేయాలి

## -ఎస్పి కిరణ్ ఖరే ఐపీఎస్



**భూపాలపల్లి/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త ):** విధి నిర్వహణలో ప్రజల విశ్వాసం పొందే విధంగా పోలీసు అధికారులు, సిబ్బంది పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించగా, జిల్లా నలుమూలల నుండి 21 మంది ప్రజలు, ఎస్పీ కి నేరుగా తమ సమస్యలను తెలిపారు. సమస్యలను విన్న వెంటనే ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాల వచ్చి, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. బాధితులకు సరైన సమయంలో న్యాయం జరిగినప్పుడు, పోలీసుల పట్ల గౌరవం నమ్మకం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. బాధితుల సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులను ఆదేశించారు.

# శ్రీ ఉమామహేశ్వర స్వామి వారికి బిల్వార్చన





**గణపురం/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని ధర్మ రావు పేట గ్రామంలో కొలువుదీరిన శ్రీ ఉమామహేశ్వర స్వామి వారికి శ్రావణమాసం ఉత్సవాల్లో భాగంగా రెండవ సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివారికి ఆలయ అర్చకులు లంక కిషన్ శర్మ స్వామివారికి ఎంతో ప్రీతికరమైన మారేడు బిల్వ పత్రాలతో అభిషేకాలు అర్చనలు నిర్వహించారు శ్రావణ మాస సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఆలయంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉమామహేశ్వర సేవాసమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ ధర్మ రావు పేట మాజీ సర్పంచ్ రాచకొండ లావణ్య గోపాల్ గ్రామ భక్తులు శంకరయ్య సాంబయ్య సంతోష్ కుమార్ సేవా సమితి కమిటీ సభ్యులు శంకర్ రాజు ప్రకాష్ వెంకటేశ్వర్లు స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# మూగ జీవాలకు నట్టల మందులు ఎందుకు పంపిణీ చేయ్యాలి

## . జీఎంపీస్ జిల్లా కార్యదర్శి. కే.లింగయ్య



**ఐనవోలు/ఆగస్టు4(జర్నలిస్ట్ వార్త):** గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేయాలని వివిధ రోగాలకు వ్యాక్సిన్ సప్లై చేసి ఆదుకోవాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఐనవోలు తాసిల్దార్ కి వివిధ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తాసిల్దారు స్పందించి వెంటనే వెటర్నరీ అధికారులతోటి మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు అనంతరం లింగయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులతో పాటు ఇతర మందులు కూడా పంపిణీ కొంత పంపిణీ జరిగేది ఆ ప్రభుత్వం పంపిణీ చేయడం లేదని మేము అధికారంలోకి వస్తే సంవత్సరానికి మూడుసార్లు నట్ల నివారణ మందులు జీవాలకు తాపిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా మెట్ల మందులు పంపిణీ తోపాటు వివిధ రోగాలకు ఎలాంటి మందులు కూడా పంపిణీ చేయలేదని లింగయ్య మండిపడ్డారు. గొల్ల కురుమల అందరి ఓట్లు వేస్తే మేము అధికారంలోకి వచ్చిన మూడు నెలలలోనే రెండు లక్షల నగదు బదిలీ ద్వారా గొర్ల పంపిణీ చేస్తామని చెప్పి గత ప్రభుత్వంలో కట్టిన డీడీలకు గొర్లు పంపిణీ చేయకుండా తిరిగి వాపసు ఇచ్చి గొల్ల కురుమలలో మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల తోపాటు కుక్కల దాడిలో వివిధ రోగాలతో అనేక రోగాలతో గొర్రెలు మేకలు చనిపోతున్నాయి వీటికి ప్రభుత్వం ఇన్సిడెంట్ సౌకర్యం కల్పించాలని ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్ల కురుమలందరికి 10 లక్షల ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన గొల్ల కాపరులకు 5000 పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు లేకుంటే రాబోయే కాలంలో ప్రభుత్వం పై పోరాటం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు పిడుగు దయాకర్ మండల కార్యదర్శి నల్లబెట్ట చినరాజు. కావటి బజ్వేల్ కుమారస్వామి యాకయ్య తదితరులుపాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధిగా బెరే మధుకర్



**హనుమకొండ బ్యూరో/ఆగస్టు4 ధర్మసాగర్ (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ఎల్కుర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బెరే మధుకర్ కు మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య ధర్మసాగర్ మండల అధికార ప్రతినిధిగా నియమించడం జరిగిందని సోమవారం తెలిపారు.బెరే మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసినందుకు ఎల్కుర్తి గ్రామ శాఖ అధ్యక్షులుగా మరియు బిసి సెల్ ఉపాధ్యక్షులుగా అధ్యక్షులుగా అధ్యక్షులుగా పనిచేసినందుకు గాను నా సేవలను గుర్తించి మండల అధికార ప్రతినిధిగా నియమించిన మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్యకు కృతజ్ఞులు తెలుపుతున్నామని అన్నారు. ఈ పదవితో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో పార్టీ ఆదేశాల మేరకు క్రియాశీలంగా పనిచేసే అధికారంలోకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

## తెలంగాణ స్టేట్ సౌత్ జోన్ రాష్ట్ర స్థాయి 1000 మీటర్స్ లో

# గంగారపు ప్రభుదేవ్ ప్రధమ స్థానం



**హనుమకొండ బ్యూరో/ ఆగస్టు4 ధర్మసాగర్ (జర్నలిస్టు వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన గంగారపు శ్రీనివాస్ కుమారుడు గంగారపు ప్రభుదేవ్ పదవ వ తరగతి సెయింట్ గాబ్రీయేల్ స్కూల్ ఫాతిమానగర్ స్కూల్ నుండి సోమవారం జవహర్ నెహ్రూ స్టేడియం హన్మకొండలో నిర్వహించిన సౌత్ జోన్ తెలంగాణ స్టేట్ మీట్ లో 1000 మీటర్స్ రిలే అండర్ 16 సంవత్సరాల లో ప్రభుదేవ్ ఏఎన్డి టీ ఈఎ ఏం టి రక్షణు, సందీప్, రోహిత్, గార్లు మొదటి స్థానం సంపాదించుకున్నారు, బహుమతులను కొదిరిపాక సారంగపాణి హెచ్ డి ఏ ఏ జనరల్ సెక్రెటరీ హనుమకొండ డిస్టిక్ట్ గారి, మరియు గట్టు మహేష్ బాబు (మాజీ క్రీడా కోచ్ ) ప్రస్తుత, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు గార్ల చేతుల మీదుగా బహుమతులు తీసుకోవడం జరిగినది, త్వరలో జరగబోయే జాతీయస్థాయి పోటీలో పాల్గొనున్నట్లు తెలిపారు. పలువురు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు

